క్లుప్తంగా

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



తాడికొండ: త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం తాడికొండ మండలం నిడుముక్కల, మోతడక గ్రామాల్లో భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సభ్యులు భగవద్గీతను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదిక గుంటూరు కమిటీ అధ్యక్షులు రౌతు శ్రీనివాసరావు, టీవీ కృష్ణారావు, బ్యాంకు శీను, రొంపిచర్ల రామకృష్ణ, బి. శివలింగం, నాయక్, రామోజీ నాయక్, ఎం. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

242 మందికి కంటి పరీక్షలు



ఫిరంగిపురం: మండల కేంద్రంలోని షిర్డీ సాయి బాబా ఆలయ కళ్యాణ మండపంలో సదావర్తి అన్నదాన సత్రం, ఎన్ఆర్ఐ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ వైద్యులు 242 మందికి పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందజేశారు. 75 మందికి శుక్లాల ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో సదావర్తి అన్నదాన సత్రం ఫౌండర్ ట్రస్టీ జి. నాగేశ్వరరావు, ఉషారాణి, ఎన్ఆర్ఐ వైద్యులు పూజిత, సాగరిక, రమ్య, మౌనిక, వనిత, భాగ్య, శ్రావణి, టెక్నికల్ అసిస్టెంట్ ఫిరోజ్‌బేగ్, క్యాంప్ కోఆర్డినేటర్ ఎన్. సుబ్బారావు, కిషోర్‌బాబు, ల్యాబ్ అసిస్టెంట్స్ నాగలక్ష్మి, కె.సునీత, సిబ్బంది భవాని, సందీప్, ఎం. శంకరరెడ్డి, ప్రశాంతి, గోవింద్, చిన్నయసూరి తదతరులు పాల్గొన్నారు.

'మన్ కీ బాత్' వీక్షించిన బీజేపీ నేతలు



ఫిరంగిపురం: ప్రధాని నరేంద్రమోదీ నిర్వహించే మనకీ బాత్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ నాయకులు తిలకించారు. దేశంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించే ఈ కార్యక్రమాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు జి. చంద్రశేఖర్‌రావు, కె. విశ్వనాథరెడ్డి, సీహెచ్ శ్రీనివాసరావు, ఎం. జోజప్ప, కిరీటీ, టి. అరవింద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వాసవీ మాతకు సారె సమర్పణ



నగరంపాలెం: స్థానిక ఏటుకూరు రోడ్డు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం వాసవీ జాగృతి ఇంటర్నేషనల్, వాసవీ జాగృతి క్లబ్ గర్తపురి సంయుక్తంగా వాసవీ అమ్మ వారికి సారే మనసారా కార్యక్రమం నిర్వహించారు. వాసవీ మాతకు పసుపుకుంకుమ, చీర, పుష్పాలను భక్తితో సమర్పించారు. కార్యక్రమంలో యేలూరి హాస్పిటల్స్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ మానస, వాసవీ జాగృతి ఇంటర్నేషనల్ మాస్టర్ కార్డ్ ఇన్‌చార్జి రంగా రత్నశ్రీ , వనిత జాగృతి క్లబ్ గర్తపురి బృందం రంగా చంద్రశేఖర్, మద్ది రాకేష్, వాసవి పాల్గొన్నారు.

మధురంగా శాస్త్రీయ సంగీత కచేరి



నగరంపాలెం: స్థానిక లక్ష్మీపురం శ్రీత్యాగరాజ కళావేదికపై శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో నెల వారీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సుప్రసిద్ధ గాయకులు జి.అభిరామ బోడె శాస్త్రీయ సంగీత కచేరి జరిగింది. శ్రీ త్యాగరాజస్వామితో పాటు పలు వాగ్గేయకారుల కీర్తనల్ని మధురంగా గానం చేశారు. వయోలిన్‌పై గాయత్రీ విభావరి(చెన్నై) మృదంగంపై పి.ఎస్.ఫల్గుణ్ (విజయవాడ) చక్కటి వాయి ద్యాన్ని అందించారు. కార్యక్రమాన్నిసంఘం కార్యదర్శి వల్లూరి కృష్ణ కిశోర్ నిర్వహించారు. కళాకారుల్ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గిరిజాశంకర్, కోశాధికారి రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

వివిధ సంఘాల నిరసన



వడ్డేశ్వరంలో రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో ప్రతుల దహనం

తాడేపల్లి రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి, రైతాంగానికి అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాలు, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపాయి. తాడేపల్లి నేతాజీ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి, రైతాంగానికి తీవ్ర నిరాశ ఎదురైందని తెలిపారు. రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు అప్పుల రూపంలో కాకుండా గ్రాంట్‌గా ఇవ్వాలన్నారు. విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇది వికసిత్ భారత్ బడ్జెట్ కాదని, పేదలపై భారం వేసే బడ్జెట్ అని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కేంద్ర బాధ్యత అని తెలిసినప్పటికీ, దానికి నిధుల కేటాయింపు లేదన్నారు. కార్పొరేట్లకు రాయితీలు ప్రకటిస్తూ, పేదలపై భారం మోపేలా బడ్జెట్ రూపకల్పన చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బూరగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు, మోదుగుల శ్రీనివాస రెడ్డి, దొంతిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, సోలా ముత్యాలరావు, యనమల బర్నబాస్, భీమవరపు దశరథరామిరెడ్డి, గంజి శ్రీనివాసరావు, యండి బాజీ, డోగిపర్తి యోహాన్, దర్శినపు విజయ్‌బాబు, ఏసిపోగు శాస్త్రి, నీరుడు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

తాడేపల్లి రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నష్టం జరిగిందని రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం దుగ్గిరాల గ్రామంలోని జెండా చెట్టు వద్ద నిరసన తెలిపారు. బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంపై కపట ప్రేమ చూపుతోందని ఆరోపించారు. 30 కోట్ల మందిపైగా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని గుర్తుచేశారు. అలాంటి రంగానికి బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడం విడ్డూరమని అన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి దాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రూ. 15 వేల కోట్లు రాష్ట్ర రాజధానికి అప్పుగా కాకుండా గ్రాంట్‌గా ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేలా బడ్జెట్ కేటాయింపులు ఉండాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు, వై. స్టాలిన్, వై. బ్రహ్మేశ్వరరావు, దేశబోయిన వెంకట సుబ్బారావు, దేవేంద్ర, ఎం. కోటేశ్వరరావు, కె. ప్రభాకర్ రావు, ఎం. అంజయ్య, శివనాగేశ్వరమ్మ, గౌరీలక్ష్మి, కె. భిక్షాలు, మురళి తదితరులు పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో.....

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను నిరసిస్తూ రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ తదితర సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి, రైతాంగానికి తీవ్ర నిరాశ ఎదురైందని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే ఉంచాలని డిమాండ్ చేశారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. బిహార్ ప్రభుత్వం ఒత్తిడి తేవడంతో కేంద్రం రూ. 58 వేల కోట్లు గ్రాంట్లు రూపంలో ఇచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంతో పోరాడి నిధులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సీఐటీయూ తాడేపల్లి మండల సహాయ కార్యదర్శి కంచర్ల సాంబశివరావు, నాయకులు నాగపోగు విజయరాజు, కంచర్ల జేమ్స్, గుడిసె శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అప్పలరాజు, బుర్ర రాజు, లటికే కోటేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



దుగ్గిరాలలో బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న నేతలు



తాడేపల్లి నేతాజీ సెంటర్‌లో బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న సంఘాల నేతలు

లాకు గేటు కింద పడి బాలుడు మృతి

మంగళగిరి: మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెదవడ్లపూడిలో దారుణం చోటు చేసుకుంది. లాకు గేటు కింద పడి బాలుడు మృతి చెందాడు. ఆదివారం మంగళగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్దవడ్లమూడి రైల్వే గేటు పక్కన నివాసం ఉంటున్న కొత్తపేటకు చెందిన బాలుడు తొండిమెళ్ళ శ్రీహర్ష (14) స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం కొత్త పాలెం లాకుల గేట్ల వద్ద ఆడుకుంటున్నాడు. గేటు కిందకు దూరి అవతలకు వెళుతుండగా గేటు ఒకసారిగా శ్రీ హర్ష తల మెడ మధ్యలో పడింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు వీఆర్వో వచ్చి వివరాలు సేకరించి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



గేటు కింద బాలుడు



బాలుడి మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబసభ్యుడు

శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపు

లక్ష్మీపురం: దేశంలో పేదల సమస్యల పరిష్కారం కోసం ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శత వార్షికోత్సవాల్ని జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. స్థానిక నందివెలుగు రోడ్డులోని సివిల్ సప్‌లైస్ గొడౌన్స్‌లో సీపీఐ నగర సమావేశాన్ని కార్యదర్శి కోట్ల మరియదాసు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. మాల్యాద్రి మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను నిలదీస్తూ పేదల పక్షాన సీపీఐ అనేక పోరాటాలు చేసినట్లు చెప్పారు. దున్నే వారికే భూమి ఇప్పించిందని తెలిపారు. భూమిలేని ప్రజల కోసం పోరాటాలు నిర్వహించినట్లు చెప్పారు. ఇళ్లు లేని ప్రజలకు స్థలాలు ఇప్పించడంలో పార్టీ ప్రభుత్వాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించినట్లు గుర్తు చేశారు. డిసెంబర్ 26న సీపీఐ 100 సంవత్సరాల్లోకి అడుగు పెడుతున్న సందర్భంగా వ్యవస్థాపక దినోత్సవాల్ని అత్యంత భారీస్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేద, బడుగు, బలహీన కార్మిక వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి చిన్నా, నగర కార్యవర్గ సభ్యులు ఆకిటి అరుణ్‌కుమార్, రావుల అంజిబాబు, వినుకొండ డేవిడ్, కాంతారావు, జాన్‌బాబు, సురేష్, చిలక నాగరాజు, దానం, జక్రయ్య, కోటేష్, ప్రభుదాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

న్యూరాలజిస్ట్ డాక్టర్ హరితాచౌదరి

ప్రత్తిపాడు: వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని న్యూరాలజిస్ట్ డాక్టర్ ఎ.హరితాచౌదరి అన్నారు. వట్టిచెరుకూరు మండలం చమళ్లమూడి ప్రాథమిక పాఠశాలలో ఆదివారం గుంటూరు శ్రీ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి 104 మంది రోగులు హాజరయ్యారు. వీరికి న్యూరాలజిస్ట్ డాక్టర్ ఆరెకపూడి హరితాచౌదరి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. తొలుత రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా మెరుగైన వైద్యం తీసుకుని ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపవచ్చని చెప్పారు. శిబిరంలో డాక్టర్ శ్రీనివాసరావు, మేనేజర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ హరితా చౌదరి

రక్తదానంపై అపోహల్ని వీడాలి

నగరంపాలెం: రక్తదానంపై అపోహల్ని వీడి, ప్రతి ఒక్కరూ తలసేమియా బాధితుల కోసం రక్తదానం చేయాలని ఇన్నర్‌వీల్ క్లబ్ విజయవాడ మిడ్ టౌన్ అధ్యక్షురాలు కంతేటి సంధ్యారాణి కోరారు. క్లబ్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల సహాయార్థం భారత్‌పేట మదర్‌థెరీసా భవన్‌లో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు సంధ్యారాణి మాట్లాడుతూ సకాలంలో రక్తం లభించకపోవడంతో ఎందరో చనిపోతున్నారని అన్నారు. ప్రాణపాయస్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. క్లబ్ తరఫున నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నీడ్స్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ తలసేమియా బాధితులకు పదిహేను రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సి ఉంటుందని, దాతలు ఎక్కువ మంది స్పందించాలని ఆయన కోరారు. క్లబ్ ప్రతినిధులు, యువత రక్తదానం చేశారు. క్లబ్ కార్యదర్శి కె.భవాని, మెంబర్ ఫ్యామిలీ ఎడిటర్ అనూరాధ, గుంటూరు ఇన్నర్‌వీల్ క్లబ్ మాజీ



రక్తదానం చేస్తున్న యువకులు, క్లబ్ ప్రతినిధులు

మంగళగిరి తహసీల్దార్‌గా అబ్దుల్ సుభాని

మంగళగిరి మండల తహసీల్దార్‌ను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీపై ఇక్కడికి వచ్చిన శ్రీనివాసరావును సొంత జిల్లాకు పంపారు. ఆయన స్థానంలో ప్రకాశం జిల్లా అద్దంకిలో పనిచేస్తున్న ఎస్.కె. అబ్దుల్ సుభానిని నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. సుభాని మరో రెండు రోజులలో బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది.

మేడికొండూరు తహసీల్దారుగా పద్మనాభుడు



మేడికొండూరు : మేడికొండూరు తహసీల్దార్‌గా జి.పద్మనాభుడు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల విధుల్లో భాగంగా సాధారణ బదిలీల్లో నెల్లూరు జిల్లా రూరల్ మండలానికి బదిలీ అయిన పద్మనాభుడు ప్రస్తుతం గుంటూరు జిల్లా మేడికొండూరు మండలానికి వచ్చారు. ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



తాడేపల్లి రూరల్: జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సేకరించిన వివరాల ప్రకారం... ఓ వ్యక్తి బైకుపై విజయవాడ నుంచి గుంటూరుకు వెళ్తున్న సమయంలో డీజీపీ కార్యాలయం సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. తాడేపల్లి పోలీసులు వచ్చి ఆ వ్యక్తి (40)దుగ్గిరాలకు చెందిన వాడిగా మాత్రమే గుర్తించారు.వైద్యం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు.

బ్రాహ్మణ అర్చక సమాఖ్య కార్యవర్గం ఎన్నిక

ఫిరంగిపురం: మండల బ్రాహ్మణ అర్చక సమాఖ్య మొదటి సమావేశం గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. అంతకుముందు సమాఖ్య గౌరవ అధ్యక్షుడిగా నారాయణం ప్రసాదాచార్యులు, అధ్యక్షుడిగా దీవి వర ప్రసన్నమూర్తి, ఉపాధ్యక్షుడిగా సీహెచ్ లక్ష్మీనారాయణశర్మ, కోశాధికారిగా రావూరి పూర్ణచంద్రశాస్త్రి, కార్యదర్శిగా వి.రాజేంద్రశర్మ, కమిటీ ఆగమ సలహాదారులుగా సీహెచ్ భరద్వాజాచార్యులు, గడియారం అయ్యన్నశాస్త్రి, సలహాదారులుగా ఎన్. హనుమంతాచార్యులు, కమిటీ సభ్యులుగా కె. సత్యనారాయణాచార్యులు, ఎం. వెంకట సత్య నరసింహారావు, పి.శ్రీనివాసాచార్యులు, ఇ. మల్లేశ్వర శర్మ, డి. విశ్వనాథశాస్త్రి, కె. ప్రసన్నాంజనేయ శర్మలను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన సమాఖ్య నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు.



ఎన్నికైన సభ్యులు

భూ సంరక్షణ అందరి కర్తవ్యం

గుంటూరు ఎడ్యుకేషన్: విశ్వంలో మానవజాతి మనుగడకు అనువుగా ఉన్న ఏకైక గ్రహమైన భూమిని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని కేంద్ర పన్నుల శాఖ విశ్రాంత సూపరింటెండెంట్, ప్రకృతి ఛాయాచిత్రకారుడు డాక్టర్ టి.ఎస్. వరప్రసాద్ పేర్కొన్నారు. యువజన సర్వీసులశాఖ - స్టెప్, స్వశక్తి ఆధ్వర్యంలో ఆదివారం జేకేసీ కళాశాలలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వరప్రసాద్ మాట్లాడుతూ పారిశ్రామిక, హరిత విప్లవం ద్వారా ప్రకృతికి జరిగిన నష్టాన్ని వివరించారు. పెరుగుతున్న పారిశ్రామీకరణ, పట్టణీకరణ ప్రభావం ప్రకృతి వనరులపై పడి, సహజ వనరులతో పాటు పచ్చదనం తరిగి పోతున్నాయని తెలిపారు. ప్రకృతి పరిరక్షణకు యువతరం నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త డి. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సమస్త విశ్వంలోని సర్వజీవులు జీవించేందుకు కావాల్సిన సమతుల్యత లోపించిన కారణంగా మానవజాతి మనుగడకే ముప్పు ఏర్పడిన నేపథ్యంలో బయోస్ఫియర్ ప్రాధాన్యత, దాని లోటును భర్తీ చేసేందుకు యువత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. స్టెప్ మేనేజర్ బి. రాధిక మాట్లాడుతూ మన రాష్ట్రంలో 18 శాతంగా ఉన్న అటవీ విస్తీర్ణాన్ని జాతీయ అటవీ విధానానికి అనుగుణంగా 33 శాతానికి పెంచేందుకు యువతరం ముందుకు రావాలని కోరారు. అనంతరం ప్రకృతి పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ. నాగేశ్వరరావు, యువజన సర్వీసుల శాఖ సూపరింటెండెంట్ సీహెచ్. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ పి. గోపీచంద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ డి. రాహుల్, కె. చరణ్‌చౌదరి, ఎల్. అజయ్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రకృతికి వాటిల్లుతున్న నష్టంపై ఛాయాచిత్రాన్ని ప్రదర్శిస్తున్న వరప్రసాద్

విద్యార్థి దశ నుంచే క్రీడల్లో ఆసక్తి అవసరం

లక్ష్మీపురం: విద్యార్థి దశ నుంచే క్రీడల్లో ఆసక్తి అవసరమని, తల్లిదండ్రులు కూడా చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీయాలని జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.కాశీనాథరెడ్డి తెలిపారు. స్థానిక విద్యానగర్‌లోని స్టెమ్ పాఠశాలలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛాంపియన్ షిప్-2024 పోటీలు ఆదివారం ఉత్సాహంగా సాగాయి. ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, పెదనందిపాడు ఎమ్మార్వో కేదార్‌నాథ్ హాజరై ప్రారంభించారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో బాలబాలికలకు విడివిడిగా నిర్వహించారు. పోటీల్ని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో గెలిచిన క్రీడాకారులు ఆగస్టు 2న అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని వివరించారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిథులు సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ కోచ్ రమణ, వలి, సాయి, విజయ్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విజేతలతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, తహసీల్దార్ కేదార్‌నాథ్ తదితరులు

ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం లేక అవస్థలు

లక్ష్మీపురం: నగరంలోని 48వ డివిజన్ శారదా కాలనీ ప్రజలు ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి తెలిపారు. కాలనీలో నగర సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజిస్ట్రేషన్ సౌకర్యం లేక ఇళ్లకు విలువ లేకుండా పోయిందని చెప్పారు. రిజిస్ట్రేషన్ సౌకర్యం కోసం సంవత్సరాల తరబడి పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు మొండి వైఖరి అవలంబిస్తున్నాయని విమర్శించారు. 2019 ఎన్నికలకు ముందు ప్రచారంలో భాగంగా శారదా కాలనీ ఆర్చి సెంటర్‌కు వచ్చిన నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తామని ఆనాడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు మాత్రం బీఫారం అందజేస్తామని హడావుడి చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని కచ్చితంగా నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రజల్ని పెద్దఎత్తున సమీకరించి పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, నగర కమిటీ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, రావుల అంజిబాబు, నరసింహం, మాలకొండయ్య, 48వ డివిజన్ శాఖ కార్యదర్శి విరిగినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

కౌలు రైతు ఆత్మహత్య



ప్రత్తిపాడు: అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడు పంచాయతీ పరిధిలోని తూర్పుపాలెంకు చెందిన ధూపాటి శివయ్య (56) గత సంవత్సరం నాలుగు ఎకరాలు పొలం కౌలుకి తీసుకొని.. రెండు ఎకరాల్లో పత్తి, రెండు ఎకరాల్లో మిర్చి పంట సాగు చేసాడు. పంట సరిగా పండకపోవడంతో దిగుబడులు ఆశించిన స్థాయిలో రాక నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. దీంతో రూ.4 లక్షల వరకు అప్పుల య్యాయి.

అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక మానసికంగా బాధపడుతున్నాడు. ఈ నెల 27వ తేదీ ఇంట్లో నోవాక్రాన్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన బంధువులు ప్రత్తిపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుని భార్య ధూపాటి ముత్తమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రత్తిపాడు హెడ్ కానిస్టేబుల్‌బ్రహ్మానాయుడు తెలిపారు.

అలరించిన సినీ సౌరభాలు



నగరంపాలెం: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై మహతి స్వరసుధ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సినీ సౌరభాల కార్యక్రమం అలరించింది. గాయనీ, గాయకులు ఎం.సుఖీ, కె.అన్నపూర్ణ, ఎం.కృష్ణ, కె.ప్రద్యుమ్న, జి.వీరయ్య, వి.మధుబాబు, కె.శివప్రసాద్, డి.టి.సాయిబాబా తదితరులు సినీ, భక్తి గీతాల్ని మధురంగా ఆలపించారు. కీబోర్డ్‌పై కె.రవిబాబు, తబలాపై ఎస్.వెంకట్, పాడ్స్‌పై బి.ప్రసాద్ వాయిద్యాన్ని అందించారు. కార్యక్రమానికి కె.శివప్రసాద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, వూటుకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.